
జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ రమణ, జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత

# జగిత్యాల నుంచి 20వేల మంది సమీకరణ

**పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

జగిత్యాల, ఏప్రిల్ 27: జగిత్యాల జిల్లా నుంచి 20వేల మందికి పైగా కార్యకర్తలు, ప్రజలతో సభకు తరలివెళ్తున్నామని పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో విద్యాసాగర్ రావు జెండా ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సుభిక్షంగా ఉందని, జిల్లాకు ఇచ్చిన జన సమీకరణ చేశామని, ప్రత్యేక వాహనాల్లో సభకు తరలివెళ్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ, కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రపంచంలోనే రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారన్నారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతమాట్లాడుతూ, గులాబీ జెండా ప్రజల గుండెల్లో ఉందన్నారు. తెలంగాణ సంక్షే మ, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ కవిత నియోజకవర్గ సమావేశం ఏర్పాటుచేసి దిశానిర్దేశం చేశారన్నారు. జగిత్యాల నియోజకవర్గం నుంచి 5వేలకు పైగా మందితో సభకు వెళ్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్‌రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, పాల్గొన్నారు.


మెట్‌పల్లి టౌన్: జెండా ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

# సభకు తరలిన గులాబీ సేన

మెట్‌పల్లి టౌన్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేక వాహనాల్లో సభకు బయలుదేరారు. ముందుగా మెట్‌పల్లి పార్టీ కార్యాలయం ఎదుగ బీఆర్ఎస్ జెండాను జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు ఎగర వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో నియోజక వర్గంలో బీఆర్ఎస్ సేన ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించి, దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత పొందిన కేసీఆర్ ప్రజల మనసుల్లో గుడి కట్టుకున్నారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, రైతులను ఆగం చేసిందన్నారు. మళ్లీ మన రోజులు రావాలంటే కేసీఆర్ పాలన కోసం పోరాటం చేయక తప్పదన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకకు హాజరైన కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజారెడ్డి, చంద్రశేఖర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

# జెండా ఎగురవేసి.. స్వీట్లు పంచి..

జగిత్యాల, ఏప్రిల్ 27: జిల్లా కేంద్రంలో కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కాంపు కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో పార్టీ జెండాను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ఎగురవేశారు. ఇక్కడ నాయకులు, తదితరులు ఉన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత

## జెండాలను దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా కార్యకర్త సురేశ్


బీఆర్ఎస్ జెండా దుస్తులను ధరించిన బీఆర్ఎస్ కార్యకర్త సురేశ్

మల్లాపూర్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ జెండాలకు సంబంధించిన దుస్తులను ప్రత్యేకంగా ధరించి, పార్టీపై తనకున్న అభిమానాన్ని కార్యకర్త శ్రీరాముల సురేశ్ చాటుకున్నాడు. పార్టీ జెండాల కు సంబంధించిన దుస్తులను ధరించి సభకు ప్రత్యేక బస్సులో తరలివెళ్లాడు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ, తనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల అంటే ఎంతో అభిమానం అని చెప్పాడు.

**మరో చారిత్రక ఘట్టానికి వేదికైన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తికి గులాబీ దండు కదిలింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పెనలా కదిలింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి లక్షలాది మంది వెళ్లగా, ఏదారి చూసినా గులాబీ మయమై కనిపించింది. యువత, ప్రజలు స్వచ్ఛందంగా తరలగా, పొద్దు పొడుపు నుంచే బండెనక బండి కట్టి వేలాది వాహనాల్లో బయలు దేరి మధ్యాహ్నం కల్లా మీటింగ్ స్పాట్‌కు పోటెత్తింది. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించి, అధినేతకు నీరాజనం పట్టింది.**


సారంగాపూర్: రేచపల్లిలో జెండాను ఎగరవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొడిమ్యాల: జెండా ఊపి సభకు వెళ్తున్న మాజీ జడ్పీటీసీ


రాయికల్: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బండెనక బండి కదిలె..

## దారులన్నీ ఎల్కతుర్తి వైపే

- జిల్లా నుంచి కదిలిన బీఆర్ఎస్ దండు
- వేలాది వాహనాల్లో లక్షల మంది పయనం
- స్వచ్ఛందంగా తరలివెళ్లిన ప్రజలు, యువకులు
- దారుల వెంట జాతర


ధర్మపురి: బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్మపురి, ఏప్రిల్ 27: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ బహిరంగ సభకు ఆదివారం ధర్మపురి నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పట్టణంలోని నందిచౌక్ వద్ద వాహనాల శ్రేణిని పీఏసీఎస్ చైర్మన్ డా ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున చలో వరంగల్ అంటూ.. నినదిస్తూ సభకు తరలివెళ్లారు.

సారంగాపూర్, ఏప్రిల్ 27: సారంగాపూర్, బీర్పూర్ మండ లాల్లోని ప్రధాన కూడళ్లలో బీఆర్ఎస్ జెండాలను ఎగురవేసి నూతనో త్సహంతో బస్సులు, వివిధ వాహనాల్లో నాయకులు సభకు తరలివె ళ్లారు. ఉమ్మడి


కోరుట్లలో..

సారంగాపూర్, బీర్పూర్ మండలాల నుంచి సుమారు రెండు వేల మందిని సభకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమాల్లో ఉమ్మడి మండల జడ్పీటీసీ కొల్ముల రమణ, పార్టీ మండలాధ్యక్షులు నేరెళ్ల సుమన్‌గౌడ్, తేలు రాజు, ప్రధాన కార్యదర్శులు అనంతుల గంగారెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.


మల్యాలలో..

కొడిమ్యాల, ఏప్రిల్ 27: మండలంలోని 24 గ్రామాల నుంచి 15ఆర్టీసీ బస్సులు, 15 స్కూల్ బస్సులు, 10 కార్లు, దాదాపు 1500 మందితో సభకు తరలివెళ్లారు. ముందుగా గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు, మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు పులి వెంకటేశం గౌడ్ పార్టీ జెండాను అవిష్కరించారు. హిమ్మత్‌రావుపేటలో మాజీ జడ్పీటీసీ పీ ప్రశాంతి-కృష్ణారావు దంపతులు జెండా ఊపి సభకు బస్సులను ప్రారంభించారు.

మల్లాపూర్, ఏప్రిల్ 27: మండల వ్యాప్తంగా 30బస్సుల్లో సుమారు 1,200 మంది కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. గ్రామా ల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కే నర్సయ్య, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షులు ఎం శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, తదితరులున్నారు.

పెగడపల్లి, ఏప్రిల్ 27: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. కేకులు కోసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సభకు తరలి వెళ్లారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు, తదితరులు ఉన్నారు.

ధర్మపురి, ఏప్రిల్ 27: పట్టణంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఆకుల రాజేశ్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ డా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాధనే ల క్ష్యంగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఒడిదుడు కులను ఎదుర్కొని, లక్ష్యాన్ని సాధించి తెలంగాణను అభివృద్ధిలో నడిపించి, దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు.

రాయికల్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యం లో నాయకులు, ప్రజలు రజతోత్సవ సభకు తరలివెళ్లారు. గ్రామాలు, పట్టణాల్లో పార్టీ జెండాలు ఎగరవేసి సభకు బయలుదేరారు.

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 27: జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.


జగిత్యాల రూరల్: సభకు వెళ్తున్న నాయకులు


మేడిపల్లిలో..

వెల్గటూర్, ఏప్రిల్ 27: వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. అ నంతరం ఎల్కతుర్తిలో బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

మల్యాల, ఏప్రిల్ 27: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నాయకులు పార్టీ జెండాలు ఆవిష్కరించారు. తర్వాత ప్రత్యేక వాహనాల్లో ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు.

కోరుట్ల, ఏప్రిల్ 27: పట్టణంలోని 20వ వార్డులో బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుకలను నిర్వహించారు. గులాబీ జెండాను ఎగురవేసి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో రజతోత్సవ సభకు తరలివె ళ్లారు. ప్రధాన కూడళ్లు గులాబీ జెండాలతో శోభాయమానంగా మారాయి.

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 27: మండలంలోని 23 గ్రామాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో సభకు బయల్దేరారు. ముందుగా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. సీనియర్ కార్యకర్తలను మాజీ ఎంపీపీ సాయిరెడ్డి సన్మానించారు.

మేడిపల్లి, ఏప్రిల్ 26: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల నుంచిబీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు తరలివెళ్లారు. ఇక్కడ జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ సర్పంచులు కాచర్ల సురేశ్, ద్యావనపెల్లి అభిలాష్, ఈర్నా సంపత్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు మకిలి దాస్, పల్లి అర్జున్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మిట్టపెల్లి భూమారెడ్డి, నాయకులు ఉన్నారు.

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 27: వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు రజతోత్సవ సభకు తరలివెళ్లారు. మాదాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, వెంకటాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి సభకు బయలుదేరారు.

కథలాపూర్, ఏప్రిల్ 27: మండలం నుంచి 19 బస్సుల్లో సుమారు వెయ్యి మంది కార్యకర్తలు ఎల్కతుర్తి సభకు తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ నాయకుడు మామిడిపెల్లి రవి తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు. అలాగే పలు గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వెల్గటూర్: జెండావిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మెట్‌పల్లి రూరల్: మేడిపల్లి నుంచి సభకు బస్సులో వెళ్తున్న కార్యకర్తలు


కోరుట్ల రూరల్: జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్


కథలాపూర్‌లో..

## నేటి ప్రజావాణి రద్దు

జగిత్యాల, ఏప్రిల్ 27 : జగిత్యాల కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. భూ భారతి అవగాహన సదస్సులను జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని, జిల్లా స్థాయి అధికారులు భూ భారతి అవగాహన సదస్సుల్లో పాల్గొనడంతో ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, ఏప్రిల్ 26 : భీమారం మండలం దేశాయిపేటకు చెందిన కురుపాటి రాజరెడ్డి మృతి చెందగా, ఆదివారం మృతుడి అల్లుడు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, కుటుంబసభ్యులను మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. కథలాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## హార్వేస్టర్ దగ్ధం

మేడిపల్లి, ఏప్రిల్ 26 : భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పెడిమల్ల గంగాధర్‌కు చెందిన హార్వేస్టర్ దగ్ధమైంది. గంగాధర్ ఆదివారం తన పొలంలో వరిని కోస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కిందకు దిగాడు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు ..

పెగడపల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని నర్సింహునిపేటకు చెందిన ఆరెల్లి దుర్గయ్య ఇల్లు విద్యుదాఘాతంతో దగ్ధమైంది. దుర్గయ్య కుటుంబ సభ్యులు రాత్రి నిద్రపోయాక, అర్ధరాత్రి ఒక్కసారి మంటలు వచ్చాయి. దీంతో వారు లేచి చూసే సరికి ఇంట్లోని రూ.40 వేల నగదు, నిత్యావసరాలు కాలిపోయాయి. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పంచనామా చేసి, జరిగిన నష్టాన్ని అధికారులకు నివేదించారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, నాయకులు సత్తిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, కనకయ్య, తిరుపతి, కిషన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కొంత నగదును అందజేశారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

మల్యాల, ఏప్రిల్ 20 : మండలంలోని రామన్నపేటలో ఏర్పాటు చేసిన ఐకే పీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే రామన్నపేట కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన రైతుల ధాన్యం వివరాలు, తేమశాతం ఉన్న సరుకు, ఇప్పటి వరకు తూకం వేసిన వరిధాన్యం, తూకం వేసిన సరుకు మిల్లుల తరలింపుకు సంబంధించిన ట్రక్కుసీట్‌ల వివరాలను కొనుగోలు కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వామిరెడ్డి, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,రైతులు తదితరులున్నారు.

మల్యాల, ఏప్రిల్ 27 : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీఎస్‌వో మనోజ్‌కుమార్ క్షేత్రస్థాయిలో ఆదివారం పరిశీలించారు. సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ ఆనంద్, ఎఫ్ఐ నర్సింహస్వామి ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మెట్‌పల్లి,ఏప్రిల్27: మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరపేట శివారులో జాతీయ రహదారిపై కారు, స్కూటీ ఢీ కొన్న ప్రమాదంలో స్కూటీ పైనున్న దొడ్డి గంగాధర్ (59) మృతి చెందాడు. ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాచాపూర్‌కు చెందిన గంగాధర్ మెట్‌పల్లి పట్టణంలోని తిరుమల అపార్ట్‌మెంట్‌లో ఆరేళ్లుగా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తన స్వగ్రామం మాచాపూర్ నుంచి మెట్‌పల్లికి స్కూటీపై వస్తుండగా మార్గమధ్యంలో ఆర పేట శివారులో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో తలకు గాయమై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు రాకేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కథలాపూర్, ఏప్రిల్ 27 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని ఎస్ఐ నవీన్‌కుమార్ సూచించారు. మండలకేంద్రంలోని మాస్ట్రో కిడ్స్ ప్లే స్కూల్ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ కీలకమని, ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, పాఠశాల డైరెక్టర్లు ఆకుల రాజేందర్, ఆకుల సురేందర్, ఆకుల రంజిత్, ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నందగిరికి వాసులకు కరాటేలో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్

పెగడపల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని నందగిరికి చెందిన అన్నదమ్ములు గాజుల రాకేశ్, గౌతమేశ్వర్ కరాటేలో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ సాధించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ వారు నిర్వహించిన పోటీల్లో రాకేశ్, గౌతమేశ్వర్ ప్రతిభ చూపారు. దీంతో నిర్వాహకులు వారికి వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. సోదరులను గ్రామస్తులు అభినందించారు.

## క్రీడలతో మానసికోల్లాసం

మేడిపల్లి, ఏప్రిల్ 26 : క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని మాజీ సర్పంచ్ తేలు నరేశ్ సూచించారు. మండలంలోని కాచారంలో నిర్వహిస్తున్న పానుగంటి సాయాబు స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం లంబడపల్లి, కాచారం గ్రామాల మధ్య జరుగగా మాజీ సర్పంచ్ క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్‌ను బహుకరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సురేశ్, నాయకులు జలందర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 27 : ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద నాయకులు అబేంద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మహనీయున్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాయక వెల్మ సంఘం అధ్యక్షుడు సాగర్ రావు, జిల్లా కోఆర్డినేటర్ శ్యామ్, నాయకులు విజయ్, ప్రభాకర్, రాము, శంకర్, రవి, గంగాధర్, మద్దెల నారాయణ, రాజన్న, అంజన్న, ప్రసాద్, గంగాధర్ పాల్గొన్నారు.

## అన్నదానం

మెట్‌పల్లి,ఏప్రిల్27:పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ఆదివారం లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండా రాకేశ్, సభ్యులు నాంపల్లి వేణుగోపాల్, ఆల్‌రౌండర్ గంగాధర్, శ్రీనివాస్‌రావు, ప్రసాద్, అరుణ్ దీప్‌గౌడ్, మారుతి, మురళి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కవులకు సన్మానం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 27 : తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ జనజాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు ఏడవ కవి సమ్మేళన కార్యక్రమం ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతి కళాక్షేత్రంలో జరిగింది. రెండు రాష్ట్రాల నుంచి పలువురు కవులు, రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన కవయిత్రి మార విజయలక్ష్మి, ఐకేపీ ఏపీ ఎం కవి వోదెల గంగాధర్‌కు శాలువా కప్పి జ్ఞాపికతో సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, కవి సాయంత్రం గ్రూపు అధ్యక్షుడు ముక్కెర సంపత్ చేతుల మీదుగా అందజేశారు. ప్రజా కవి అందెశ్రీ హాజరై కవిత్వంపై, రచనలపై, ఉద్యమాలపై కవులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు సాహితి వేత్తలు పాల్గొనగా సన్మానం పొందిన కవులను జిల్లాకు చెందిన కేవీ నరేందర్, బూర్ల చంద్రశేఖర్, కట్టి వేణు, చింతల గంగాధర్, శ్రీలక్ష్మి, లావణ్య, లక్ష్మి, శ్రీనివాస్, అనిత, బండి విజయ్, కోల శ్రీనివాస చక్రవర్తి పలువురు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సంబురం

కోరుట్ల, ఏప్రిల్ 27: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1974-1975 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని పీబీ గార్డెన్‌లో స్వర్ణోత్సవ సంబురాలు జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 60 మంది విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి వచ్చి రోజంతా ఉల్లాసంగా గడిపారు. సహపంక్తి భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చౌల పరందాం, పిన్నంశెట్టి ఆనంద్, ఆల్లె మహదేవ్, బూరుగు రామస్వామి గౌడ్, మానుక ప్రవీణ్, చెట్‌పల్లి శంకర్, బాస వామన్ పాల్గొన్నారు.


వేదికపై పూర్వ విద్యార్థులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

పెగడపల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని ఆరవల్లికి చెందిన మామిడాల రాజేందర్‌కు ఆదివారం ఎమ్మెల్సీ ఎల్ రమణ రూ.15 వేలు సీఎంఆర్ఎఫ్‌ను అందజేశారు. జగిత్యాలలోని తన నివాసంలో లబ్ధిదారుడికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఉప్పలంచ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం

సారంగాపూర్, ఏప్రిల్ 27 : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఉమ్మడి జిల్లా మాజీ గ్రంథాలయల సంస్థ చైర్మన్ దివంగత కోండ్ర మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మల్లారెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో మల్లారెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచందర్ రెడ్డి, చెరుపూరి సుబాస్ తదితరులు పాల్గొన్నారు.